

ఎల్లారెడ్డిలో బసవేశ్వర విగ్రహావిష్కరణ

ఎల్లారెడ్డి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 12వ వార్డు కళ్యాణి రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. బుధవారం వీరశైవ లింగాయత్ పీఠాధిపతుల ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమం, కలశ పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కల్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, ముత్తి వీరప్ప, ముత్తి రామప్ప, కపిల బసప్ప తదితరులు పాల్గొన్నారు.

కుడా ఏర్పాటుకు కదలిక



కామారెడ్డి పట్టణ ముఖచిత్రం

- రాష్ట్రవ్యాప్తంగా పట్టణ అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు
- ఇందులో కామారెడ్డి పట్టణ అభివృద్ధి సంస్థకు సైతం గ్రీన్‌సిగ్నల్
- 20 రోజుల క్రితమే కుడా ప్రణాళికను ప్రభుత్వానికి నివేదించిన జిల్లా అధికారులు
- త్వరలో గెజిట్ జారీ అయ్యే అవకాశం
- 8 ఏళ్ల క్రితమే కుడా ప్రతిపాదనల తయారీ
- పట్టణ డెవలప్‌మెంట్ పరిధిలోకి 7 గ్రామాలు
- 79.92 చ.కి.మీలకు విస్తరించిన పరిధి
- టౌన్ ప్లానింగ్‌పై ప్రత్యేక దృష్టి

కామారెడ్డి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పలు మున్సిపాలిటీల పరిధిలో పట్టణ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు జిల్లాల్లో మున్సిపాలిటీలను కార్పొరేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయడం, పట్టణ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తు ప్రకటించింది. ఇందులో భాగంగానే మరి కొన్ని పట్టణ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన గెజిట్ పబ్లికేషన్ త్వరలోనే జారీ చేయనున్నట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో కామారెడ్డి పట్టణ అభివృద్ధి సంస్థ ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి. గత 20 రోజుల కిందటే కుడా ప్రతిపాదనలను జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు. దీంతో గత 8 ఏళ్ల క్రితం కుడా ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయగా ఇప్పుడు పట్టణ అభివృద్ధి సంస్థకు కదలిక వచ్చినట్లు తెలుస్తోంది. కుడా ఏర్పాటుతో మౌలిక వసతులు కలగడమే కాకుండా పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

8 ఏళ్ల క్రితమే ప్రతిపాదనలు

కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసేందుకు 8 ఏళ్ల క్రితం బల్దియా అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. కామారెడ్డి బల్దియాకు 5 కి.మీ నుంచి 10 కి.మీ దూరంలో ఉన్న 7 గ్రామాలను కలుపుతూ కామారెడ్డి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు గత కలెక్టర్ సత్యనారాయణ 2016లో ప్రభుత్వానికి లేఖ రాశారు. లక్షకు పైగా జనాభా ఉన్న కామారెడ్డి బల్దియా ప్రస్తుతం 17 చదరపు కి.మీ విస్తరించి ఉంది. 7 గ్రామాలు సైతం కుడా పరిధిలోకి వస్తే 1,84,900ల జనాభా పెరుగనుంది. 79.92 చదరపు కి.మీలకు విస్తరించనుంది. కామారెడ్డిని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా మారేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించారు. కామారెడ్డి బల్దియాకు 5 కి.మీ నుంచి కామారెడ్డి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కానీ 8 ఏళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైంది.

కుడా పరిధిలోకి 7 గ్రామాలు

జిల్లా కేంద్రమైన కామారెడ్డిలో 5 కి.మీ నుంచి 10 కి.మీ దూరంలో ఉన్న గ్రామాలను కుడాలో కలిపేందుకు ప్రతిపాదనలు పంపించారు. 7కుపైగా గ్రామాలను కలిపి కామారెడ్డి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో చేరితే కుడా కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజాప్రతినిధులు కుడా ఏర్పాటుకు గెజిట్ జారీచేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. కుడా ఏర్పాటుతో అధికార పార్టీకి సైతం నామినేట్ పోస్టులను భర్తీ చేసే అవకాశం లభించనుంది.

వేగంగా విస్తరిస్తున్న కామారెడ్డి పట్టణం

కామారెడ్డి జిల్లా కేంద్రం కావడంతో ఈ 8 ఏళ్ల కాలంలో పట్టణాభివృద్ధి వేగవంతంగా జరుగుతోంది. లక్షన్నరకు పైగా జనాభా ఉన్న కామారెడ్డి బల్దియా 12.62 చదరపు కి.మీ విస్తరించి ఉండగా టేక్రియల్, అడ్లూర్, పాతరాజంపేట్, రామేశ్వర్‌పల్లి, దేవునిపల్లి, నర్సన్నపల్లి, సరంపల్లి గ్రామాలు కామారెడ్డి పట్టణంలో విలీనం చేయడంతో గ్రామాల పరిధి విస్తరించడంతో పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందింది. వివిధ కట్టడాల కోసం, గృహ సముదాయాల కోసం, గృహ సముదాయాల కోసం పట్టణాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పట్టణంలో టౌన్ ప్లానింగ్ నిబంధనలు అమలు జరుగకపోగా, పక్కనే ఉన్న గ్రామాల్లో రియల్టర్లు వెంచర్లు పెడుతూ వ్యాపారం చేస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

ఇటు పట్టణం అభివృద్ధికి నోచుకోకపోగా, నిబంధనలకు విరుద్ధంగా పట్టణం చుట్టు పక్కల నిర్మాణాలు సాగుతున్నాయి. అనుమతులు తీసుకోకుండానే భారీ భవనాలు నిర్మాణాలు చేపట్టడం, వ్యవసాయ భూములను ప్లాట్లుగా మారుస్తూ విక్రయిస్తుండడంతో

(మిగతా 8వ పేజీలో)

కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



తిరుమలాపూర్ కల్లు దుకాణంలో శాంపిళ్లను సేకరిస్తున్న ఎక్సైజ్ యాదగిరిరెడ్డి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బాన్సువాడ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): 'పల్లెల్లో కల్లు దందా' 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు బాన్సువాడ మండలంలోని మొగులంపల్లి, తిరుమలాపూర్, కొత్తబాది గ్రామాల్లో ఎక్సైజ్ సీఐ యాదగిరి బుధవారం దాడులు నిర్వహించారు. కల్లు శాంపిళ్లను సేకరించారు. అయితే కల్తీ కల్లుపై వార్తా రాసిన విలేకరులపై ముస్తేదారులు బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికీ ఎక్సైజ్ సీఐ యాదగిరిరెడ్డి ముస్తేదారులు వత్తాసు పలుకుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా మామూళ్ల వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'ఆంధ్రజ్యోతి' కథనంతో ఎక్సైజ్ యాదగిరిరెడ్డి తనిఖీలు చేపట్టినప్పటికీ నామమాత్రంగా తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కల్తీకల్లుపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు కల్తీకల్లు నిర్వహిస్తున్న ముస్తేదారులపై వార్తలు రాసిన విలేకరులపై జులూం నిర్వహిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీనిపై ఎక్సైజ్ యాదగిరిరెడ్డికి వివరణ కోరగా నామ మాత్రంగా స్పందిస్తూ చేతులు దులుపుకున్నారు. దీనిపై వెంటనే జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి స్పందించి దాడులు చేపట్టి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



నిజాంసాగర్ మూడు గేట్లను ఎత్తివేసిన దృశ్యం

నిజాంసాగర్ మూడు గేట్ల ఎత్తివేత

- 12,150 క్యూసెక్కుల వరద నీరు విడుదల

నిజాంసాగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి మంజీరా ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరుతునే ఉంది. 12,150 వరద నీరు వచ్చి చేరుతూ ఉండటంతో వీఆర్ నెంబర్ - 5 లోని మూడు గేట్లను ఎత్తి బుధవారం 12,150 క్యూసెక్కుల నీటిని మంజీరా దిగువకు వదులుతున్నారు. నిజాంసాగర్‌లో పూర్తి నీటి సామర్థ్యాన్ని నిల్వ చేస్తూ ఎగువ నుంచి వచ్చే నీరు నేరుగా మంజీరాలోకి వదులుతున్నట్లు ఏఈ శివప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 1405 అడుగుల నీటి సామర్థ్యాన్ని నిలువ చేస్తున్నారు. ప్రస్తుత నీటి సామర్థ్యం 17.666 నిల్వ ఉంచుతున్నట్లు ఏఈ తెలిపారు. నిజాంసాగర్ వరద గేట్లు కొనసాగుతూ ఉండటంతో పర్యాటకులు ప్రాజెక్టును సందర్శించి నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని అస్వాదిస్తున్నారు.

పత్తి మార్కెట్‌కు ప్రసిద్ధి మద్నూర్

- జిల్లా నలుమూలల నుంచి పత్తి తరలింపు
- ప్రభుత్వానికి రూ. కోట్లలో ఆదాయం
- జుక్కల్‌లో స్పిన్నింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని డిమాండ్

7



రోడ్డు మరమ్మతుకు మోక్షమెప్పుడో?

- పూర్తిగా ధ్వంసమైన గాంధారి-జువ్వాడి రోడ్డు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- తరచూ జరుగుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

7



సఖీ కేంద్రంలో అవకతవకలు జరిగితే సహించం



అధికారులతో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

- ఉద్యోగికి సఖీ నిర్వహణ బాధ్యతలు ఏ విధంగా అప్పగిస్తారు
- గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీల బాధ్యత ఎక్కువ
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

కామారెడ్డి టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సఖీ కేంద్రంలో అవకతవకలు జరిగితే సహించేది లేదని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఖీ కేంద్రంలో అవకతవకలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందని శాఖలో పనిచేసే ఉద్యోగికి నిర్వహణ బాధ్యతలు అప్పగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అలాంటిది ఏమైన ఉంటే పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డీడబ్ల్యూవో బావయ్యకు సూచించారు. గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీల బాధ్యత ఎక్కువని నియోజకవర్గ పరిధిలోని దాదాపు 59 అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం అంగన్‌వాడీల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులు, పిల్లల హక్కులు కాపాడడంతో ఎలాంటి తప్పిదాలకు తావివ్వద్దని అన్నారు. అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా మెప్మా అధికారులు, ఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రతీ ఆశ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. సొంత వ్యాపారాలు పెట్టుకుని ఆర్థికంగా ఎదిగేలా ఆశ కార్యకర్తలు అవగాహన కల్పించాలని తెలిపారు. డీఆర్‌డీవో శాఖ సైతం మహిళా సంఘాలను అభివృద్ధిపర్చాలని డీఆర్‌డీవోలోని పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి, డీఆర్‌డీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాక్ గుర్తింపు కోసం కృషి చేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న వీసీ

టీయూ వీసీ ప్రొ.యాదగిరిరావు

భిక్కనూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అధ్యాపకులు న్యాక్ గుర్తింపు కోసం కృషి చేయాలని తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరిరావు అన్నారు. బుధవారం మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల సౌత్ క్యాంపస్‌ను వీసీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విద్యార్థుల ప్రయోజనం కోసం అధ్యాపకులు, అధికారులు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలోనే న్యాక్ గుర్తింపు సమయం అయిపోయిందని, వెంటనే న్యాక్ గుర్తింపునకు కావాల్సిన అన్ని సిద్ధం చేయాలని, అందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలన్నారు. వీలైనంత తొందరగా గుర్తింపు సంపాదిస్తే అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూరుతాయని అన్నారు. వచ్చే మూడేళ్ల కాలంలో యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని అధ్యాపకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్‌లు యాలాద్రి, సునీత, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, ఏపీఆర్‌వో డా.సరిత, అధ్యాపకులు లలిత, హరిత, మోహన్‌బాబు, ప్రతిజ్ఞ, సబిత, నర్సయ్య, రమాదేవి, నిరంజన్, శ్రీకాంత్, ఇంద్రకరణ్, శ్రీకాంత్, సునీల్, శ్రీనివాస్, కనకయ్య తదిత రులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో నెలకొన్న.. సమస్యలపై ప్రత్యేక దృష్టి!

- ఆస్తిపన్ను, నీటి పన్ను వసూళ్ల కోసం సిబ్బందికి దిశా నిర్దేశం
- ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్‌పై ప్రత్యేక డ్రైవ్
- 39 శాతం ఆస్తిపన్ను వసూళ్లు చేపట్టాం
- మున్సిపల్‌లో అక్రమ కట్టడాలు ఉంటే వాటికి నోటీసుల జారీ
- ఎల్‌ఆర్‌ఎస్‌పై క్షేత్రస్థాయి పరిశీలన
- సెల్లార్‌లను కేవలం పార్కింగ్‌కు మాత్రమే వినియోగించాలి
- ముఖ్యంగా కుక్కల బెడదను తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం
- కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత

ఇంటర్వ్యూ



మున్సిపల్ కమిషనర్ సుజాత

కామారెడ్డి టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, పారిశుధ్య నిర్వహణ, మున్సిపల్‌కు రావాల్సిన ఆదాయంపై, అక్రమ కట్టడాలపై, ఎల్‌ఆర్‌ఎస్, ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్, కుక్కల బెడదను తగ్గించేందుకు ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై తగిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో కామారెడ్డి మున్సిపల్‌లో నెలకొన్న సమస్యలతో పాటు ఆయా విభాగాల్లో చేపడుతున్న పలు అంశాలను వివరించారు.

ఆంధ్రజ్యోతి: కామారెడ్డి మున్సిపల్‌లో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారు?

కమిషనర్: మున్సిపల్‌లో మొత్తం 489 మంది సిబ్బంది పని చేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. పారిశుధ్య విభాగంలో 271 మంది పని చేస్తుండగా 49 వార్డుల్లో అవసరం మేరకు సిబ్బందిని కేటాయిస్తున్నాం. వాటర్‌వర్క్స్‌లో 162 సిబ్బంది పని చేస్తుండగా ఫిల్టర్ బెడ్‌లతో పాటు ఆయా వార్డుల్లో నీటి సరఫరా, బోరు రిపేర్ తదితర పనులు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: పారిశుధ్య లోపం ఉందని ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి దానిపై మీ సమాధానం?

కమిషనర్: మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో పారిశుధ్య లోపం లేకుండా ఎప్పటికప్పుడు సిబ్బందితో పనులు చేయిస్తున్నాం. అధికారుల బదిలీల కారణంగా కొద్దిమేర ఇబ్బందులు నెలకొన్న మాట వాస్తవమే. ప్రస్తుతం ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తున్నాం. దోమల నివారణకు సైతం ఆయిల్‌బాల్స్ వేయించడంతో పాటు మందులను పిచికారీ చేయిస్తున్నాం. ప్రజలు సైతం మురికి కాలువల్లో రోడ్లపై చెత్తను వేస్తు వారితో పాటు ఇతరుల ఆరోగ్యాలకు హాని కలిగించే విధంగా చేయవద్దు. మురికి కాలువలలో చెత్తను వేయడంతో నీరు ప్రవహించక మడుగులు కట్టి దోమలు, ఈగలు తయారయ్యే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ క్షేత్ర పర్యటనను ముమ్మరం చేశాం. మొత్తం 17,315 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు రాగా అందులో 3,629 దరఖాస్తులకు అప్రూవల్ ఇచ్చాం. నిబంధనలు పాటించని 564 దరఖాస్తులను రిజెక్ట్ చేశాం. మరిన్ని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడుతాం.

ఆంధ్రజ్యోతి: అక్రమ కట్టడాలు, మున్సిపల్ స్థలాల కబ్జాలపైన ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: కామారెడ్డి మున్సిపల్‌లో అక్రమ కట్టడాలు, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న కట్టడాలకు నోటీసులు అందిస్తున్నాం. మొత్తం 436 మున్సిపల్ స్థలాలు ఉన్నాయి. అందులో చాలా వరకు గతంలోనే మున్సిపల్ తీర్మానంతో పలు సంఘాలకు, గుళ్లకు స్థలాలను కేటాయించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన కబ్జాలు చేయడంతో పాటు వాటిలో నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: సెల్లార్‌లలో నిర్మాణాలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: సెల్లార్‌లను కేవలం పార్కింగ్‌కు మాత్రమే వినియోగించాలి. సెల్లార్‌లలో నిర్మాణాలు చేపట్టడంతో పార్కింగ్ సమస్య వస్తుందని మా దృష్టికి వచ్చింది. ఆయా భవనాల యజమానులకు నిర్మాణాలు చేపట్టవద్దని సూచించడంతో పాటు ఉన్న వాటిని తొలగించాలని సూచిస్తున్నాం. కేవలం వాచ్ మెన్‌రూం, జనరేటర్‌కు తప్ప ఎలాంటి కట్టడాలు నిర్మించరాదు. సెల్లార్‌లలో నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మున్సిపల్ పన్నుల వసూళ్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మొత్తం 31,800ల గృహ సముదాయాలు ఉండగా ఇందులో 3,700 వరకు కమర్షియల్, 1700ల వరకు డెమెస్టిక్, కమర్షియల్ భవనాలు ఉన్నాయి. వీటన్నింటి నుంచి 9కోట్లకు పైగా ఆస్తిపన్ను వసూళ్లు లక్ష్యంగా ఉంది. ఇప్పటికే 39 శాతం అంటే 4కోట్ల 84లక్షల వరకు పన్ను వసూళ్లు చేశాం. వీటితో పాటు నీటిపన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు చేపడుతున్నాం. ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల రిన్యూవల్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఎవరైన రెన్యూవల్ చేయించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే డబుల్ ఫైన్ వేసేందుకు సిద్ధం అవుతున్నాం.

ఆంధ్రజ్యోతి: కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉంది. వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నారా?

కమిషనర్: మున్సిపల్‌లోని 49 వార్డుల పరిధిలో కుక్కలు, కోతుల బెడదను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

బోధన్ డివిజన్‌లో 18మంది రేషన్ డీలర్ల ఎంపిక

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌రూరల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల నిర్వహణకు 18మంది రేషన్ డీలర్లను ఎంపిక చేయడం జరిగిందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో బుధవారం వెల్లడించారు. గత నెల 26వ తేదిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకం కోసం నిర్వహించిన పరీక్షల్లో ప్రతీ షాపు నందు మొదటి ఐదు స్థానాల్లో మార్కులు సాధించిన వారికి ఈ నెల 15నుంచి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు మౌఖిక పరీక్ష నిర్వహించామన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. బోధన్ పట్టణంలోని శర్బత్ కెనాల్‌చౌక ధరల దుకాణానికి పాలేవార్ సావిత్రి ఎంపికయ్యారని, శక్కర్‌నగర్‌కు బంగారుగల్ల భాగ్యలక్ష్మి, చెక్కిక్యాంప్‌కు బందుగుల్ల లక్ష్మిప్రసన్న, రాకాసిపేట్‌కు కొలిపాక విజయలక్ష్మి, రాకాసిపేట్‌కు తలారి ప్రవీణ్‌లతో పాటు కోటగిరి బాలసాయికుమార్, ఎత్తొండ మన్నే భారతి, రాంపూర్ పాలడుగు రాకేష్, రెంజల్ మండలం బాగేపల్లికి ఎన్‌గంటి నవ్యత, కూనేపల్లికి రుక్మే సంతోషిణి, నీలారహీం ఉన్నీసా,రుద్రూరు మండలం రాయకూర్‌కు చుంచు శంకర్, సులేమాన్ నగర్ సూర్యవంశీ పవన్, సులేమాన్ నగర్ బదావత్ నరేష్, రుద్రూరుకు బుడ్డోళ్ల నాగయ్య, ఎడపల్లి మండలం వడ్డేపల్లి రేషన్ షాప్‌కు సుమంతుల జ్యోతి ఎంపికయ్యారని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో వెల్లడించారు.

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని బోధన్ తహసీల్దార్ విఠల్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని పాండు చెరువు, చెక్కి చెరువులో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం విడుదల చేస్తున్న ఈ పథకంలో ఉచితంగా బంగారు తీగ, రాహు, బొచ్చే చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోట అబ్బయ్య, ఆర్ఐ వరుణ్, పెగడాపల్లి, బర్దీపూర్, ఏరాజ్‌పల్లి పంచాయతీ కార్యదర్శులు, మత్స్యశాఖ డైరెక్టర్లు, సభ్యులు తదితరులున్నారు.

విధుల పట్ల అలసత్వం తగదు



ఇందల్వాయి పీహెచ్ సీలో రికార్డులు తనిఖీ చేస్తున్న డా.అంజన

డిచ్‌పల్లి, అక్టోబర్ 23 ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ డీప్యూటీ డీఎంహెచ్‌వో డా.అంజన బుధవారం సందర్శించారు. కేంద్రంలో విధుల్లో పనిచేస్తున్న సిబ్బంది, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్షలు చేయకుండా వ్యాధి గ్రస్తులను పంపవద్దన్నారు. ఆస్పత్రిలో అన్ని రోగులకు సంబంధించి మందుల నిల్వ ఉంచాలని ఆమె సూచించారు. ఏవైన సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం వైద్యం పై నమ్మకం పెరిగేల చర్యలు తీసుకోవలన్నారు. విధుల పట్ల ఆరోగ్య సిబ్బంది అల సత్వం చేయవద్దన్నారు.

సైబర్ క్రైంలపై విద్యార్థులకు అవగాహన

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్‌క్రైం- సైబర్ సెఫ్టీ అనే అంశంపై సైబర్ క్రైం డీఎస్పీ వై.వెంకటేశ్వర్‌రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ఫ్రడ్స్ అవగాహన కల్పించారు. వాటి బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. సైబర్ క్రైం బారిన పడిన 1930నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో రవికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ వై.వేణుప్రసాద్, శ్రీనివాస్, నాగభూషణం, అనిల్, డాక్టర్ ఎం.సునీత, డాక్టర్ జాన్‌సుకుమార్, అంబార్‌సింగ్, కళాశాల వివిధ విభాగాల ఇన్‌చార్జీలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

బోధన్‌రూరల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో సీపీఎం పార్టీ 2వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేక పోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కామ్రేడ్ గంగాధరప్పఏశాల గంగాధర్, కుమారస్వామి, కుప్పిర్యాల బాలయ్య, జంగం గంగాధర్, వర్ని నన్నేసాబ్, గోవింద్‌సాగర్, గంగారాంలతో పాల్గొన్నారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

బోధన్‌రూరల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): దోపిడి లేని సమాజంకై పోరాడాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.ప్రభాకర్ అన్నారు. బుధవారం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో కామ్రేడ్ చింతగంగారాం సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ బోధన్ డివిజన్ కార్యదర్శి మల్లేష్, పడాల శంకర్, నాగమణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన నాయకులు

రెంజల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన అంతరెడ్డి రాజిరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిజామాబాద్‌లో నిర్వహించగా రెంజల్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లి గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి శాలువ, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, జావీదోద్దీన్, సాయిబాబా గౌడ్, రవి, హన్మంత్ రావు, అంజయ్య, ఖుద్దుస్, గంగాధర్, యోగేష్, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

కోటగిరి,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని జరీనా కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని కోటగిరి, ఎత్తొండ గ్రామాలలో బుధవారం పలు మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. ట్యాంకుల వద్ద మెట్లు ప్రమాదకరంగా మారడంతో వాటి సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. . ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధన్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి ముజాఫర్ బేగ్, తదితరులున్నారు.

నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

● బోధన్ ఎంపీడీవో బాల గంగాధర్

బోధన్‌రూరల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని బోధన్ ఎంపీడీవో బాల గంగాధర్ అన్నారు. బుధవారం బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో గల ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో మధుకర్‌తో పాటు తదితరులున్నారు.

బాలికల ఆరోగ్యానికి లేని భరోసా

● నిలిచిపోయిన హెల్త్ కిట్ల పంపిణీ ● నాలుగేళ్లుగా అవస్థలు, అందని కిట్లు ● పునఃప్రారంభించాలంటున్న విద్యార్థినులు



ఏర్గట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



విద్యార్థినులకు అందించే హెల్త్‌కిట్

ఏర్గట్ల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల ఆరోగ్య సంరక్ష కోసం ప్రవేశపెట్టిన హెల్త్ హైజెనిక్ కిట్ల పంపిణీ నిలిచిపోవడంతో విద్యార్థినుల ఆరోగ్యానికి భరోసా లేకుండా పోయింది. అప్పటి ప్రభుత్వం 2018-19 సంవత్సరంలో ప్రారంభించిన హెల్త్ కిట్ల పంపిణీ పథకం అటకెక్కింది.దీంతో పేద విద్యార్థినులకు ఇబ్బందులు తప్పడం లేదు.గతంలో ఈపథకం కోసం రూ.100 కోట్లు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో 8వ తరగతి నుంచి 10వ తరగతి చదువుకునే ప్రతీ విద్యార్థినికి రూ.1600 చొప్పున సంవత్సరానికి మూడు కిట్లను పంపిణీ చేస్తామని ప్రారంభించిన ఈపథకంలోని హెల్త్ కిట్‌లలో బాలికలకు అవసరమయ్యే శానిటరీ న్యాప్కిన్స్, సబ్బులు, కొబ్బరి నూనె, షాంపు బాటిల్, టూత్ పేస్ట్, బ్రష్, పౌడర్ వంటి 14 వస్తువులను అందజేశారు. అయితే కరోనా కారణంగా పాఠశాలలు మూతపడటంతో కిట్ల పంపిణీ నిలిచిపోయింది. మండలంలో ఐదు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ పాఠశాలలు ఉండగా 359మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఆడుతూ పాడుతూ బడికి వెళ్లాల్సిన కొందరు బాలికలు ఆరోగ్య సమస్యలతో పాఠశాలలకు దూరమవుతున్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో 171 మంది విద్యార్థినులుండగా వారికి ప్రతీ నెల కేవలం రూ.వంద మాత్రమే హెల్త్ కిట్‌లకు విద్యాశాఖ చెల్లిస్తోంది. అయితే ఈ రూ.వందలతో తమకు ఏ వస్తువులు సరిగ్గా రావడం లేదని తెలుపుతున్నారు. ఈ హెల్త్ కిట్‌ల పంపిణీ పథకం నిలిచిపోవడంతో పేద మధ్య తరగతి వారికి రెండు వేల వరకు అదనపు భారం పండు తుందని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకాన్ని పునఃప్రారంభించాలని విద్యార్థినులు కోరుతున్నారు.

వస్తువులు కొనాలంటే భారమే



హెల్త్ కిట్‌లో ఉండే వస్తువులు బయట కొనాలంటే పేద విద్యార్థులకు భారంగా మారింది. కరోనా తరువాత ఆరోగ్యం, శుభ్రత ముఖ్యమని చెబుతున్నారు. కానీ కిట్లు మాత్రం అందించడం లేదు. ఇప్పటికైనా కిట్లను అందించాలన్నారు.

- భాను, పదో తరగతి విద్యార్థిని, ఏర్గట్ల

పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం



ప్రభుత్వ పాఠశాలలోని చదివే బాలికల కోసం ప్రవేశ పెట్టిన పథకం నిలిచిపోయింది.హెల్త్‌కిట్ల పంపిణీ పథకం పునఃప్రారంభిస్తే విద్యార్థినులకు మేలు జరుగుతుంది. ఇట్టి విషయాన్నిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- ఆనంద్‌రావు, మండల విద్యాధికారి, ఏర్గట్ల

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

● ప్రతీ విద్యార్థి ప్రతి రోజు సక్రమంగా కళాశాలకు హాజరుకావాలి ● జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్



మధుమలాంచ జూనియర్ కళాశాలలో సమీక్ష దృశ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్యఅందుతుందని, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వ కళాశాలల్లో అన్ని చర్యలు చేపట్టి ప్రభుత్వం ఎంతోకృషి చేస్తుందని, ప్రతి విద్యార్థి తప్పకుండా ప్రతిరోజు కళాశాలకు హజరుకావాలని జిల్లాఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ అన్నారు.బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధుమలాంచ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కళాశాలలో విద్యార్థుల హజరు తీరును పరిశీలించి ప్రతి విద్యార్థి కళాశాలకు హజరయ్యేటట్టుగా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.రానున్న అర్థ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేస్తూ సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రయోగశాలలను పరిశీలించి వెంటనే ప్రయోగాలను ప్రారంభించాలని ఆదేశించారు.అడ్మిషన్‌ల ప్రక్రియ పూర్తయినందున ఆపనిని త్వరగా పూర్తి చేయాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. కళాశాలలో మంచి వాతావరణం నెలకొల్పేవిధంగా మొక్కలనుపెంచాలని పేర్కొన్నారు. క్రమంతప్పకుండా కళాశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెనుకబడిన వారినిగుర్తించి వారిని మెరుగుపర్చేందుకు కృషిచేయాలన్నారు.కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పోట్టెల్ సినీ యూనిట్ సందడి



మాట్లాడుతున్న హీ రో, హీరోయిన్

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి):నేటి పోటీ ప్రపంచంలో విద్య ప్రాధాన్యతను తెలుపుతూ సందేశాత్మక చిత్రం పొట్టేల్ సినిమాను కుటుంబ సమేతంగా చూడాలని సినీహీరో యువచంద్రకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో దేవీ థియేటర్‌లో బుధవారం పొట్టేల్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా సినీహీరోయిన్ అనన్య నాగళ్లతో కలిసి ఆయన ప్రేక్షకుల మధ్య సందడి చేశారు. ఈ సందర్భంగా దేవి థియేటర్‌లో సినిమా మధ్యలో ఆయన ప్రేక్షకులతో మమేకమై ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో లలితామహల్ థియేటర్ ప్రొప్రైటర్ వెంకటేశ్, ఎస్‌వీసీ మేనేజర్ దాసరి నాగేశ్వర్‌రావు, ప్రవీణ్, సంతోష్, అశోక్, మధు, నవీన్, నీలేందర్, భూమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పలు హోటళ్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు



ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుంటున్న మున్సిపల్ అధికారులు

సుభాష్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలోని హోటళ్లపై తనిఖీలు చేయాలన్న ఆదేశాలతో జిల్లా వ్యాప్తం గా ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో తనిఖీలు నిర్వహించారు. నగరంలోని పలు డివిజన్‌లలో హోటళ్లపై బుధవారం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు హోటళ్లలో వంటగదులను పరిశీలించారు. శుభ్రంగా లేని హోటళ్లకు జరిమానాలు విధించారు. అంతే కాకుండా ప్లాస్టిక్ వాడుతున్న హోటళ్లపై జరిమానా విధించి మరోసారి ప్లాస్టిక్‌ను వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలోని ప్యారడైజ్ హోటల్‌లో శుభ్రత పాటించక పోవడంతో రూ.8వేలను, జైభవాని హోటల్‌కు రూ.10వేలజరిమానా విధించారు. ఇప్ప టికైనా హోటల్ యజమానులు శుభ్రత పాటించి వినియోగదారులకు మంచి ఆహారాన్ని అందించాలని అధికారులు ఆదేశించారు.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పలు హోటళ్లలో, రెస్టారెంట్‌లలో మున్సిపల్ అధికారులు పారిశుభ్రత, పాస్టిక్‌లపై తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య, కమిషనర్ రాజుల ఆదేశాల మేరకు హోటళ్లను తనిఖీ నిర్వహించి హోటల్ లోని వంటశాలను, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. వినియోగ దా రుల కు తాజా ఆహారాన్ని అందించాలని, నాణ్యత ప్ర మాణాలు పాటించాలని సూచించారు. పలు హోటళ్లలో ప్లాస్టిక్ వినియోగిస్తుండడంతో ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, మున్సిపల్ సిబ్బ ంది అర్జున్, అక్షయ్, రాము, నర్సయ్య సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి):మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మిక ఉద్యోగులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బీఎల్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన ప్రతీ ఉద్యోగి కుటుంబానికి 50లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా అత్యంత వెనుకబాటుకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన వారు కావడం వల్లే ఔట్‌సోర్సింగ్ కార్మిక ఉద్యోగులపై వివక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బనిలత, రాజేందర్, రాహుల్, హరీష్, నవీన్, ఎల్లయ్య, మోహన్‌గౌడ్, మురళి, శ్రీశైలం, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పోలీసు ఉద్యోగుల బదిలీ

నందిపేట, అక్టోబరు23: నందిపేట పోలీస్ స్టేషన్‌లో పని చేసిన ఐదుగురు కానిస్టేబుళ్ళు బదిలీ అయ్యారని ఎస్ఐ ఏ.హరిబాబు తెలిపారు. ఎం. ప్రసాద్ రావు ఆర్మూర్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, పి.విఠల్, ఎస్ రవి రాజ్‌లు బోధన్ టౌన్‌కు, ఏ.గణేష్ నిజామాబాద్ టూ టౌన్‌కు, బి.సాగర్ కోటగిరి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. వీరి స్థానంలో నిజామాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ నుంచి ఎం. మహిందర్, ఎడపల్లి పీఎస్ నుంచి బి.శ్రీనివాస్, వర్ని పీఎస్ నుంచి టి.దేవలింగం, నిజామాబాద్ టూ టౌన్ నుంచి మహిళా కానిస్టేబుల్ ఎస్ మౌనిక విధుల్లో చేరినట్లు ఎస్ఐ ఏ.హరిబాబు చెప్పారు.

ఇంటి తాళలు పగులగొట్టి దోపిడీ

మోర్తాడ్ అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సాయిబాబా పరిసర దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఆర్ఎంపీ విజయ్ ఇంట్లో మంగళవారం రాత్రి ఇంటి తాళలు పగులగొట్టి దొంగతనం చేశారని ఎస్సై విక్రం తెలిపారు. ఇంట్లోలోని రెండు తులాలబంగారు, పదితులాల పట్టుగొలుసులు దొంగతనం చేశారని, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.దొంగలు తొలుత ఇంటిలోని సీసీ కెమెరా కు చెందిన తీగెల వైర్లు తీసివేసి దొంగతనం చేశారని కాలనీవాసులు తెలిపారు.

వివాహిత మహిళ అదృశ్యం

ఎడపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వివాహిత మహిళ అదృశ్యమైనట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన దోనగంటి అర్చన (26) అనే వివాహిత మహిళ బుధవారం ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, బంధువుల ఇంటికి కూడా వెళ్ళక పోవడంతో ఆమె భర్త దోనగంటి గంగాదాస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని, అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. బుధవారం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మార గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు వరిధాన్యాన్ని మధ్యదళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నవీన్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సల్ల మోహన్‌రెడ్డి, గురడిరెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు సల్ల ఆనంత్‌రెడ్డి, సీఈవో శ్యామ్, సొసైటీ డైరెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రిని చంపిన తనయుడి అరెస్టు

నవీపేట,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతగిరిలో ఇటీవల తండ్రిని చంపిన తనయుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్ కుమార్ తెలిపారు. గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్న గౌరు అమృతం(54)ను అతని పెద్ద కుమారుడు మహిపాల్ గత సోమవారం తెల్లవారుజామున టవాల్‌తో గొంతు నులిమి హత్య చేశాడని ఆయన పేర్కొన్నారు. 20సంవత్సరాల క్రితం తన తల్లి లక్ష్మితో పాటు చిన్న పిల్లలుగా ఉన్న తమను అకారణంగా ఇంటి నుండి వెళ్లగొట్టారని, తన తండ్రి తరుచుగా మద్యం తాగడంతో తనకు పెళ్లి సంబంధాలు రావడం లేదని, తన తండ్రి పేరున ఉన్న ఇల్లు, ప్లాట్ విక్రయించుకోవాలన్న ఉద్దేశంతో నిందితుడు మహిపాల్ ఈ దారుణానికి ఒడిగట్టాడని ఆయన పేర్కొన్నారు. సీఐ వెంట ఎస్ఐ వినయ్ ఉన్నారు. గత సోమవారం అనంతగిరిలో తండ్రి గౌరు అమృతంను తనయుడు మహిపాల్ టవాల్‌తో గొంతు నులిమి హత్య చేసిన విషయం విదితమే.

అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

నందిపేట,అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. స్థానిక ఫైర్ స్టేషన్ సిబ్బంది మధుకర్, సురేష్, సిరాజ్, షఫీలు సిలిండర్‌పై మంటల అర్పడం, పెద్ద, పెద్ద భవనాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నుంచి బయటపడటం ఎలా అని విద్యార్థులకు తెలియజేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను అర్పడం, మనం తప్పించు కోవడం, ఇతరులను తప్పించడం గురించి ఫైర్ స్టేషన్ సిబ్బంది విద్యా ర్థులకు వివరించారు. ఈ అవగాహన సద స్సులో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజ్‌కుమార్, హెచ్‌వోడీలు కిషోర్, లావణ్యలక్ష్మణ్ శాస్త్రి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఆర్మూర్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ



ఆర్మూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ గజానన్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎంఈవో రాజా గంగారాంలు తనిఖీలు నిర్వహించారు. ఈనెల 20వ తేదీన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన'మధ్యాహ్న భోజనంలో పురుగులు' అనే శీర్షికను వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు విద్యార్థినిలతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులను విడివిడిగా విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు.

సిర్పూర్ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయ పోస్టును మంజూరు చేయాలి

డొంకేశ్వర్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి):సిర్పూర్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయ పోస్టులను కేటాయించాలని సిర్పూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కలిసి పాఠశాలలో ఉన్న సమస్యలను వివరించి పోస్టులు మంజూరుకు కృషి చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని ఇచ్చిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ బోజారెడ్డి, నవీన్‌రెడ్డి, సుమన్, శ్రీనివాస్, చిన్న ముత్తెన్న, రాజు, రమేష్, శివ్వన్న, తదితరులు ఉన్నారు.

తగిన బరువులేని పిల్లలను గుర్తించాలి

కమ్మర్‌పల్లి,అక్టోబరు 23.(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సెంటర్లలో వయస్సుకు తగిన బరువులేని, అతి తీవ్రలోప పోషణ గల పిల్లలను గుర్తించి వారికి తగువిధమైన పౌష్టకాహారాన్ని అందించాలని భీమ్‌గల్ ప్రాజెక్ట్ ఏసీడీపీవో జ్ఞానేశ్వరి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రశాంత్ ,కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఎన్ గంగహంస, సరస్వతి, హెల్త్ సూపర్‌వైజర్ స్వరూప, రెండు మండలాల అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

దొన్కల్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోర్తాడ్ అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్‌పల్లి పీఏసీఎస్ పరిధిలోని దొన్కల్ గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సింగిరెడ్డి రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రా ల్లోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2320, బి గ్రేడ్ క్వింటాలుకు రూ. 2300 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణగౌడ్, మాజీఉపసర్పంచ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కమ్మర్‌పల్లి,అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి మండలం రాజరాజేశ్వరినగర్ (ఆర్ఆర్‌నగర్) గ్రామసమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలం చేరుకున్న108అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స నంది స్తు జిల్లా కేంద్ర ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. కమ్మర్‌పల్లి గాంధీనగర్ వడ్డర కాలనికి చెందిన డొక్క శ్రీనివాస్, సాయిలు టీవీఎస్ మో పెడ్‌పై ఏర్గట్ల వైపు వెలుతుండగా అదుపుతప్పి కల్వర్‌వద్ద పడిపోయారు ఇదులో సాయిలు స్వల్ప గాయాలు కాగా శ్రీనివాస్ తలకు బలమైన గాయాలు కాగ అపస్మారక స్థికి చేరినట్లు స్థానికుల తెలిపారు.

ఏర్గట్ల కేజీబీవీ పాఠశాల తనిఖీ

ఏర్గట్ల, అక్టోబరు 23 (ఆంధ్ర్యజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బధవారం మండల విద్యాధికారి ఆనంద్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులు, వంట గది, బోధనపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఏమైన ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్‌వో సంధ్యాకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని సిబ్బంది పాల్గొన్నారు.

మునిపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి):మునిపల్లి గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలో 691పశువులకు 181ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారిణి డాక్టర్ హర్షిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పశువైద్యాధికారిణి శశిరేఖ, గోపాల మిత్రలు రాజ్‌కుమార్, పశువైద్య సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్ అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీపీఐ (ఎంఎల్) సీపీరెడ్డి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అమరవీరుల వారో త్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. నవంబర్ 1నుంచి 30వ తేదీ వరకు అమరువీరుల వారోత్సవాలను బేషరతుగా నిర్వహిస్తున్నట్లు ఐ ఎఫ్‌టీయు శ్రామిక స్పందన, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు, మహిళ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకలోపం తగ్గించేందుకే సప్లిమెంటరీ ప్రోగ్రాం

ధర్పల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు ఉన్న తీవ్ర పోషణ లోపాన్ని తగ్గించేందుకే సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసినట్లు సిడిపివో స్వర్ణలత తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడిలకు, ఆశావర్కర్లకు సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బుజ్జి, భూలక్ష్మి, సరిత, ఐటి కోఆర్డినేటర్ ప్రకాష్, ప్రాజెక్టు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రంజిత్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం

వేల్పూర్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ పూజరి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పభక్తులు, తదితరులు పాల్గొన్నారు.

‘ఆంధ్రజ్యోతి’ పరిశీలన

పత్తి మార్కెట్‌కు ప్రసిద్ధి మద్నూర్


మద్నూర్ మార్కెట్‌కు వచ్చిన పత్తి వాహనాలు (ఫైల్)

మద్నూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తెల్ల బంగారం వ్యాపార వాణిజ్య కేంద్రంగా గుర్తింపు ఉన్న మద్నూర్ మండలం పత్తి వ్యాపారానికి ఎప్పటి నుంచో వ్యాపారులు వచ్చి స్థిరపడ్డారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. వందల్లో ప్రారంభమైన లావాదేవీలు ప్రస్తుతం కోట్ల రూపాయలకు చేరాయి. ఇప్పుడు పత్తి అమ్మకాలకు కేరాఫ్‌గా మారింది. ఈ మార్కెట్‌ను నమ్ముకుని పలువురు ఉపాధి పొందుతున్నారు. మారుమూల మండలం మద్నూర్ మహారాష్ట్ర సరిహద్దులో ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని పత్తి మార్కెట్‌కు మద్నూర్ ప్రసిద్ధి. మద్నూర్ మార్కెట్‌కు జహీరాబాద్, మెదక్ జిల్లాల నుంచి తాము పండిస్తున్న పత్తిని విక్రయించడానికి రైతులు తీసుకుని వస్తారు. ఈ ప్రాంతంలో అతిపెద్ద పరిశ్రమ అంటే పత్తి మార్కెట్. దీనికి తెల్ల బంగారంగా పిలుస్తుంటారు. ఈ ప్రాంతంలో 1960లో పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేశారు. రైతులు, వ్యాపారులు, కార్మికులు ఇలా ఎంతో మందికి ఉపాధిని కల్పించి వ్యాపారుల ఎదుగుదలకు తోడ్పాటు అందించింది పత్తి పరిశ్రమ. ఈ ప్రాంతంలో రైతులు పండించే పత్తి పంటలకు మంచి మార్కెట్ ఉండటంతో పత్తి పరిశ్రమ ఈ ప్రాంతంలో దినదినాభివృద్ధి చెందుతోంది.


గత ఏడాది పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)

మరికొన్ని పరిశ్రమల ఏర్పాటు

కామారెడ్డి జిల్లాలోని మార్కెట్‌కు ఆదాయం ఇచ్చే పరిశ్రమల్లో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీపై రుణాలు ఇవ్వడంతో మహారాష్ట్రకు చెందిన పలువురు వ్యాపారులు ఈ ప్రాంతంలో భూములను కొనుగోలు చేసి అధిక శాతం పత్తి పరిశ్రమలు నెలకొల్పుకున్నారు. వారితో పాటు వరికొండ రాం మండలవాసులు పత్తి పరిశ్రమలు నెలకొల్పారు. సుమారు 20 వరకు జిన్నింగు మిల్లులు ఉండగా, 5000 మంది కార్మికులు పని చేసేవారు. ప్రభుత్వం రాను రాను పత్తి తగ్గించాలని సూచించడంతో మార్కెట్ తగ్గడంతో పాటు పత్తి సాగు తగ్గింది. జిమ్మింగ్ మిల్లులో పని చేసే కూలీలకు చట్టాలు రావడంతో యజమానులు ఆటోమెటిక్ యంత్రాలను నెలకొల్పుకున్నారు. ఈ యంత్రాలు తక్కువ మంది కూలీలతో ఎక్కువ పని చేస్తుండటం వల్ల యజమానులు కూలీలను తగ్గించారు. రైతు తాను పండించిన పత్తిని మార్కెట్‌కు తరలిస్తే వారి వద్ద పత్తి కొనుగోలు చేసి పత్తి మిల్లు యజమానులకు విక్రయిస్తుంటారు. యంత్రాల ద్వారా యజమానులు పత్తిని ఆటోమెటిక్ యంత్రాల్లో వేస్తే ఒక వైపు పత్తి గింజలు, మరోవైపు స్వచ్ఛమైన పత్తి వేరవుతోంది. పత్తి గింజలతో దానా, నూనెలకు వాడుతారు. స్వచ్ఛమైన పత్తిని బేళ్లుగా తయారు చేసి తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న స్పిన్నింగ్ మిల్లులకు తరలిస్తారు. ఈ ప్రాంతంలో స్పిన్నింగ్ మిల్లులు నెలకొల్పితే నిరుద్యోగులకు ఉపాధితో పాటు మిల్లులు మూత పడేవి కావని ఇక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

జుక్కల్‌లో స్పిన్నింగ్ మిల్లులను ఏర్పాటు చేయాలి

జుక్కల్ నియోజకవర్గంలో స్పిన్నింగ్ మిల్లులను ఏర్పాటు చేయాలని గత 40 సంవత్సరాలుగా రైతులు కోరుతున్నారు. అయినప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా స్పిన్నింగ్ మిల్లు కోసం ఎవరూ కృషి చేసిన ప్రయత్నాలు లేవని ప్రజలు గతంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ ఈ ప్రాంతానికి వచ్చి స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు చేస్తానని హామీ నిచ్చారు. ఈ హామీ అలాగే మిగిలిపోయిందని ఈ ప్రాంతం ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. రాను రాను పత్తి పంట దిగుబడి తగ్గడంతో 20 ఉన్న జిన్నింగ్ మిల్లులు పదికి తగ్గాయని, ఆ మిల్లులో యజమానులు ఆటోమేటిక్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కార్మికుల సంఖ్య తగ్గిపోతుందని ఈ ప్రాంతంలో కూలీలుగా పని చేసే వాళ్లు వాపోతున్నారు.

ప్రభుత్వానికి రూ.కోట్లల్లో ఆదాయం

మద్నూర్ మార్కెట్ ప్రతీయేటా లక్షలాది క్వింటాళ్ల పత్తి ధాన్యం విక్రయాలు జరుగుతుంటాయి. వందల కోట్ల టోర్నవర్ జరుగుతోంది. పత్తి ధాన్యం కొనుగోళ్లపై వ్యాపారులు మార్కెట్‌కు ఒక శాతం మార్కెట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అదే విధంగా మార్కెట్ పరిధిలో ఉన్న గోదాములు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రతీయేటా లక్షల రూపాయలు మహారాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన మార్కెట్ చెక్‌పోస్టు ద్వారా లక్షల రూపాయలు వస్తుంటాయి. అలాగే ట్రేడింగ్ లైసెన్స్‌లు, రెన్యువల్స్ కలిపి ప్రతీయేటా లక్షలాది రూపాయలు వస్తాయి. ప్రతీ ఏడాది అన్ని కలిపి కోట్లలో పలువురు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. దాంతో పాటు మద్నూర్ మార్కెట్ కార్యదర్శిగా పని చేయడానికి పైరవీలు చేసుకుని మరీ వస్తుంటారు. మద్నూర్ మార్కెట్‌లో ప్రత్యక్షంగా వెయ్యి మంది, వందల సంఖ్యలో పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు.


జన్నింగ్ మిల్లుకు వచ్చిన పత్తి డంపు చేస్తున్న దృశ్యం (ఫైల్)

మొక్కజొన్న, సోయా కొనుగోళ్లు ఎప్పుడు?

● ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తక్కువ ధరకే వ్యాపారులకు విక్రయిస్తున్న రైతులు


‘ఆంధ్రజ్యోతి’ ఫోకస్

మొక్కజొన్నను ఆరబోసిన రైతులు


ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్న రైతులు


తక్కువ ధరకే పంటల కొనుగోలు

సదాశివనగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్నలు, సోయా పంటలను రైతులు పండించినప్పటికి కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టిసారించకపోవడంతో ధాన్యం దళారుల పాలు అవుతుంది. ఏ ప్రభుత్వం వచ్చినా రైతులను రాజులను చేస్తామని చెబుతూ.. ఓట్లు దండుకుని గద్దెనెక్కిన తర్వాత రైతు నడ్డి విరిగేలా చేస్తున్నారే తప్ప.. ఏనాడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని మండల రైతులు వాపోతున్నారు.

7300 ఎకరాలల్లో మొక్కజొన్న 8వేల ఎకరాలల్లో సోయా సాగు..

సదాశివనగర్ మండలంలో 7300 ఎకరాలకు పైగా మొక్కజొన్న, 8వేల ఎకరాలకు పైగా సోయా సాగు చేశారు. తీరా దిగుబడి వచ్చాక ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై దృష్టిసారించడం తప్ప.. మొక్కజొన్న,సోయా కొనుగోళ్ల ఊసే తకపోవడంతో దళారులు రెచ్చిపోయి అందినకాడికి దండుకుంటున్నారు. ఇష్టారీతిన ధరలు నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. అకాల వర్షాలకు సోయా తడిసి నల్లబారిపోవడం,మొక్కజొన్నలు ఆరాబోసి ఎండేవరకు వేచి చూద్దాం అంటే అకాల వర్షం ఆగమాగం చేయడంతో పంటలు తడిసి వర్షానికి కొట్టుకుపోవడం మిగిలిన ధాన్యం మొలకెత్తుతుంది. కుప్పలువేస్తే నల్లభారిపోవడం జరిగి నాసిరకం ధాన్యమని దళారులు నచ్చిన రేటుకే ఇవ్వండి అంటూ తెలుపడంతో చేసేదేమి లేక రైతులు ఎంతకు పడితే అంతకి అమ్ముకుంటూ భారీగా నష్టపోతున్నారు.

తక్కువ ధరకే పంటల కొనుగోలు

ప్రభుత్వ మద్దతు దర మొక్కజొన్న 2225, సోయా 4892 ఉండగా దళారులు మొక్కజొన్నలకు 1700 నుండి కొనుగోలు ప్రారంభించి, సోయాలను 4వేల నుండి కొనుగోలు ప్రారంభించడం వల్లరైతులు భారీగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కూడా కేవలం వరిధాన్యం కొనుగోలు కేంద్రంపై దృష్టిసారించి సోయా, మొక్కజొన్నను పట్టించుకోకపోవడంతో ధాన్యం దళారుల పాలవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఉచితాల పేరుతో హామీలు ఇచ్చి గద్దెనెక్కి ప్రభుత్వాలు ఉచితాల ఊసెత్తకుండా పండించిన పంటను మద్దతు ధరకు కొంటే ఏ రైతు కూడా ప్రభుత్వాలవైపు చూడరని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలోని దళారి వ్యవస్థపై కలెక్టర్ దృష్టిసారించి కిందిస్థాయి అధికారులకు తగిన సూచనలు చేయాలని రైతులు కోరుతున్నారు.

జర దేఖో


పూర్తిగా ధ్వంసమై గుంతలు పడ్డ కరడ్పల్లి-జువ్వాడి రోడ్డు

రోడ్డు మరమ్మతుకు మోక్షమెప్పుడో!?

- పూర్తిగా ధ్వంసమైన గాంధారి-జువ్వాడి రోడ్డు
- రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- తరచూ జరుగుతున్న ప్రమాదాలు
- అయినా పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



తాడ్వాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గత కొన్ని సంవత్సరాల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు మారినా.. ఈ రోడ్డు పరిస్థితి మారడం లేదు. మండలంలోని కరడ్పల్లి-జువ్వాడి రోడ్డుపై కంకర తేలి అధ్వానంగా తయారైంది. రోడ్డు వెంట తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తాడ్వాయి మండలం నుంచి ఇటు సదాశివనగర్ మండలం నుంచి నిత్యం ప్రయాణికులు గాంధారి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం కరడ్పల్లి- జువ్వాడి మీదుగా గాంధారి వెళుతుంటారు. గాంధారి జువ్వాడి రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు బాగు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో కూడా ప్రయాణికులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ప్రభుత్వం విడుదల చేసిన నిలువ నిధులతో రోడ్డు మరమ్మతులు చేపించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకంటున్నారు.

కరడ్పల్లి, జువ్వాడి రోడ్డు అధ్వానంగా మారింది..



కరడ్పల్లి జువ్వాడి రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డు మీద ప్రయాణించాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాం. అధికారులు స్పందించి వెంటనే రోడ్డును బాగు చేయించాలి.

: కుమ్మరి రాజన్న, ప్రయాణికుడు

పూర్తిగా ధ్వంసమైన 15 ఏళ్ల క్రితం రోడ్డు..



గత 15 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం కనిపిస్తుంది.

: గైని రాజేందర్, ప్రయాణికుడు

ఉన్నతాధికారుల పర్యటనలంటే..

చిరుద్యోగులకు హడల్!

- గ్రామాలకు వస్తుంటే గుండెల్లో గుబులే
- అతిథి మర్యాదలతో సాగనంపాలి
- లేదంటే పని చేయడం లేదని రిమార్కులు



పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాలల్లో పని చేస్తున్న కిందిస్థాయి ఉద్యోగుల పనితీరును పరిశీలించేందకు ఉన్నతాధికారులు గ్రామాల విజిటింగ్ నిర్వహిస్తారు. వీరి పనితీరు ఎలా ఉంది.. ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు ప్రభుత్వం చేపట్టే పనులు సజావుగా నిర్వహిస్తున్నారా? అనే విషయంతో పాటు శాఖాపరమైన పనులు ఏ విధంగా చేస్తున్నారని ఉన్నతాధికారులు సందర్శన చేసి పరిశీలన చేస్తుంటారు. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా.. ఆ ఉన్నతాధికారులు వస్తే వారికి మర్యాద చేయాలంటే తలకు మించిన భారం అవుతుందని కిందిస్థాయి ఉద్యోగులు వాపోతున్నారు. గ్రామాలకు విజిటింగ్ వచ్చిన సమయంలో పని పూర్తి కాగానే అధికారులు వల్లే సమయంలో చేతులో కవరు ఉంచడంతో పాటు వారు తీసుకవచ్చిన వాహనంలో ఇంధనం కూడా పోయించాల్సి రావడంతో తలకు మించిన భారం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో సర్పంచ్‌లు లేక ఇప్పటికే తలకు మించిన భారం అవుతుంటే ఉన్నతాధికారుల పర్యటనలతో తాము మరింత ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. ఇటీవల బిచ్కుంద మండలంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న సారు తమకు నెలా నెలా ప్రతి గ్రామ పంచాయితీ నుండి చిన్న పంచాయితీ వారు 5 వేలు, పెద్ద గ్రామ పంచాయితీ వారు 10 వేలు ఇవ్వాలని హుకుం జారీ చేయడంతో పాటు మహిళా పంచాయితీ కార్యదర్శులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మండల పంచాయితీ కార్యదర్శులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో దీనికి స్పందించిన కలెక్టర్ విచారణ కోసం జిల్లా పంచాయితీ అధికారిని పంపి విచారణ చేపట్టారు. గతంలో ఈ అధికారి నిజాంసాగర్ మండలంలో విధులు నిర్వహించిన సమయంలో కూడ అనేక ఆరోపణలు రాగా అక్కడి నుండి బదిలీ అయ్యారు. ఇక బాన్స్‌వాడ డివిజన్‌కు సంబంధించిన ఓ ఉన్నతాధికారి కూడ గ్రామ పంచాయితీల విజిటింగ్ చేస్తుండటంతో ఆయన తిరిగి వెల్లే సమయంలో కూడ కవర్ అందజేస్తేనే సంతోషపడుతారని లేదంటే భవిష్యత్తులో ఏదయిన ఇబ్బంది పెడుతారని భయంతో కిందిస్థాయి ఉద్యోగులు తమకు తోచినంత కట్నం కవర్లలో సమర్పిస్తేనే సదరు సారు ఖుషి అవుతారని ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు. ఇటీవల దసరా కంటే ముందు రోజులలో పిట్లం మండలానికి చెందిన ఓ ఉన్నతాధికారి బస్సులో ప్రయాణం చేస్తున్న సమయంలో తన ఫోన్ పోవడంతో తనకు ఫోన్ కొనివ్వాలని రెండు గ్రామ పంచాయితీల కార్యదర్శులకు హుకుం జారీ చేయడంతో సంబంధిత కార్యదర్శులు నెత్తికొట్టుకుంటూ రెండు ఫోన్లను సదరు అధికారికి కొనిచ్చారని సమాచారం. ఇలా ఉన్నతాధికారులు కిందిస్థాయి ఉద్యోగులకు ఇబ్బందిపెడుతుండటంతో తాము ఏంచేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. మరి కిందిస్థాయి ఉద్యోగుల పరిస్థితి ఎప్పుడు బాగు పడుతుందో వేచి చూడాల్సిందే మరి.

ఐదు నెలలుగా అతిథి అధ్యాపకులకు అందని వేతనాలు

- కుటుంబ పోషణకు ఇబ్బందులు
- ఆవేదన చెందుతున్న అతిథి అధ్యాపకులు

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న అతిథి అధ్యాపకులకు (గెస్ట్ లెక్చరర్)లు ఐదు నెలలుగా వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ప్రతినెలా ప్రభుత్వం వేతనాలు ఇవ్వకపోవడంతో మరొక పని చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. సకాలంలో వేతనాలు ఇవ్వకుంటే పెరుగుతున్న నిత్యావసర ఖర్చులు, పిల్లల విద్యాభ్యాసం, ఖర్చులు ఎలా నెట్టుకొచ్చేదని వారు మధనపడుతున్నారు. అతిథి అధ్యాపకులకు జూన్ నెల నుంచి అక్టోబర్ వరకు వేతనాలు రావాల్సి ఉంది. ఏప్రిల్, మే నెలలో వేసవి సెలవుల దృష్ట్యా వీరికి వేతనాలు అందవు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం వీరి పట్ల చిన్నచూపు చూస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. పండగ సమయంలో కూడా తమకు వేతనాలు రాలేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు తక్కువ.. పని భారం ఎక్కువ..

అతిథి అధ్యాపకులకు వేతనాలు తక్కువ ఇస్తున్నప్పటికీ పనిభారం మాత్రం ఎక్కువే. అన్నీ అర్హతలు పరిశీలించాకే అతిథి అధ్యాపకులుగా ఎంపిక చేస్తారు. త్రిసభ్య కమిటీ వీరి పీజీ సర్టిఫికెట్‌లు, మార్కుల శాతం పరిశీలించి డెమోలో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. రోజు నాలుగు తరగతులు బోధించాల్సి ఉంటుంది. ఉదయం 9.30గంటల కళాశాలకు వస్తే తిరిగి 4గంటలకు వెళ్లాల్సి ఉంటుంది. వేసవిలో పదో తరగతి ఫలితాల అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులతో పాటు అతిథి అధ్యాపకులు గ్రామాల్లో తిరిగి ఇంటింటికి వెళ్లి పదో తరగతి పాసైన విద్యార్థులను ప్రభుత్వ జునియర్ కళాశాలలో చేర్పించాల్సి ఉంటుంది. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పని చేస్తున్నా.. వీరికి లభించే జీతం అరకొరే..

ఉద్యోగ భద్రత కరువు..

అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. ఏదైనా కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకులు బదిలీపై వస్తే సంబంధిత సబ్జెక్టులు బోధించే వారు ఇంటికి వెళ్లాల్సిందే. రాష్ట్ర వ్యాప్తంగా 1652మంది అతిథి అధ్యాపకులు పని చేస్తుండగా.. జిల్లాలో 76మంది ఉన్నారు. గత పదేళ్లుగా పని చేస్తున్న వీరికి వయోపరిమితి దగ్గరకు రావడంతో ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశం లేకుండా పోతోంది. మినిమం టైం స్కేల్ (ఎంటీఎస్) పథకం ద్వారా వేతనాలు నెలనెలా అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని అతిథి అధ్యాపకులు కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..

: వెంకటేష్, అతిథి అధ్యాపకుడు, ఆర్మూర్

గత ఏడేళ్లుగా అతిథి అధ్యాపకునిగా పని చేస్తున్నాం. తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. నెలనెల క్రమం తప్పకుండా వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్లాడుతున్నాం. పండగ సమయంలో కూడా ఇబ్బందులు తప్పడంలేదు. ఉద్యోగ భద్రత కల్పించి నెలనెల వేతనాలు అందేలా ప్రభుత్వం చూడాలి.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి


ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి తదితరులు

తాడ్వాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును తాడ్వాయి మండల అధికార ప్రతినిధి మహ్మద్ షౌకత్, మాజీ ఏఎంసీ చైర్మన్, సదాశివనగర్ అంబీర్ శ్యామ్ రావులు మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిశారు. మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసిన పార్టీ.. బీజేపీ

కామారెడ్డిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసిన పార్టీ బీజేపీ అని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ముందు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల సాధన బీజేపీతోనే సాధ్యం అన్నారు. ప్రతి లంబాడా సోదరులు బీజేపీలో సభ్యత్వం చేసుకోవాలని అన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతంలో సైతం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా సాగుతుందని తెలిపారు. ముఖ్యంగా గిరిజనులు, ఆదివాసీలు సభ్యత్వం తీసుకోవడానికి ముందుకువస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, విపుల్‌జైన్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

- నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- కామారెడ్డి ఏడీఏ రత్న


ఫర్టిలైజర్ షాపులో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ రత్న

రామారెడ్డి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఫర్టిలైజర్ షాపుల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని కామారెడ్డి వ్యవసాయ శాఖ ఏడీఏ రత్న హెచ్చరించారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్ తదితర గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపును బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చదువురాని రైతులకు నకిలీ విత్తనాలను, ఎరువులను, పంటలకు సంబంధించి మందులను మంచి కంపెనీ గల మందులను మాత్రమే అమ్మకాలు చేయాలని పేర్కొన్నారు. అమ్మకాలు చేయడంతో పాటు బిల్లులను ఇవ్వాలని పలు సలహాలు, సూచనలు పద్ధతులు వివరించారు.

అక్రమంగా కలప తరలించిన వ్యక్తిపై కేసు

రామారెడ్డి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం గిద్ద గ్రామ అడవి ప్రాంతంలో నుంచి కలపను తరలించగా గ్రామ శివారులో భద్రపరచగా ఫారెస్టు అధికారులు గమనించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గిద్ద గ్రామానికి చెందన మధుసూదన్‌ను విచారించగా నిందితుడిపై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ జయశ్రీ తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితుడికి జరిమానా విధిస్తామని తెలిపారు.

కలెక్టర్ సమక్షంలో కౌన్సెలింగ్


కలెక్టర్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

కామారెడ్డిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంహెచ్ఎల్‌పీ)/ సీహెచ్ఓ ఉద్యోగాల కోసం నియామకాల ప్రక్రియను బుధవారం కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 184 దరఖాస్తులు రాగా రోస్టర్ కమ్ మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసిన 24 మంది అభ్యర్థులను ఎంపిక ప్రక్రియ కోసం హాజరు కావాలని సూచించగా 11 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ అభ్యర్థులకు కలెక్టర్ చాంబర్‌లో పోస్టింగ్ ప్రదేశం కోసం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపిక అయిన వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు.

రెడ్‌క్రాస్‌లో పెద్దమొత్తంలో సభ్యులను చేర్పించాలి

ఇండియన్‌రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా ఎక్కువ మొత్తంలో సభ్యులను చేర్పించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. రెడ్‌క్రాస్ ద్వారా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అధ్యక్షుడు రాజన్న, చీఫ్ ప్లానింగ్ అధికారి రాజారాం, జిల్లా సంక్షేమాధికారి బావయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలి

బాన్సువాడటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని మాల మహానాడు పొలిటికల్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు పొలిటికల్ జేఏసీ జిల్లా ఇంచార్జి గైని ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని ఈ నెల 27న నాగర్ కర్నూల్‌లో ఆత్మగౌరవ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాలలందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దొన్కంటి వెంకటేశ్, చింతల గంగాధర్, మల్లూరి సాయిలు, బంగారు మైశయ్య, బాల సాయిలు, నసురుల్లాబాద్, బేగరి సాయిలు, దుర్కి సురేష్ తదితరులున్నారు.


ఎల్లారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాల నాయకులు


జుక్కల్ మండల కేంద్రంలో హిందూ సంఘాల నిరసన

ఆలయాలపై దాడులు అరికట్టాలి

- హిందూ సంఘాల డిమాండ్
- ఎల్లారెడ్డిలో బంద్ ప్రశాంతం
- భారీ ర్యాలీ

ఎల్లారెడ్డి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో బుధవారం నిర్వహించిన ఎల్లారెడ్డిలో బంద్ విజయవంతమైంది. విద్యా, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో పోచమ్మ ఆలయం నుంచి గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హిందూ ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్, వినోద్, తులసి, ఆదిమూలం సతీష్, విద్యాసాగర్, నర్సింలు, బాలకిషన్, రాచకొండ రవి, పృథ్వీరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ మండల కేంద్రంలో ..

పెద్దకొడప్‌గల్: సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ జుక్కల్ మండల కేంద్రంలో హిందూ సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా సాగింది. ఒక రోజు ముందుగానే బంద్‌కు వ్యాపార వాణిజ్య సముదాయాల వారు సహకరించాలని పిలుపునివ్వడంతో వ్యాపారులు తమ దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు అంబేడ్కర్ చౌరస్తా వద్ద తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో హిందూ దేవతలపై దాడులు అధికమయ్యాయని, హిందువులంతా ఏకతాటిపై ఉండి దాడులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు శివాజీ పటేల్, మండల బీజే వైఎం అధ్యక్షులు మారుతి, బీజేపీ నాయకులు రమేష్, బాలు, ఉమాకాంత్, ఖండేరావ్, లింగురాం, జుక్కల్ మాజీ ఉప సర్పంచ్ బానుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌లలో ఓపెన్ హౌస్


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

కామారెడ్డిటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది పని విధానం, రిసెప్షన్ సెంటర్, లాకప్, రైటర్స్ రూమ్, వెపన్స్‌పై విద్యార్థులకు వివరించారు.

మాచారెడ్డి పీఎస్‌లో..

మాచారెడ్డి: పోలీసు అమరవీరుల దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం మాచారెడ్డి పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్సై అనిల్‌కుమార్ పోలీస్ స్టేషన్ విధి విధానాలు తెలిపారు. అదేవిధంగా రోడ్డుభద్రత నియమాలు, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.


మాచారెడ్డిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

దోమకొండలో..

దోమకొండ: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎస్సై ఆంజనేయులు ఓపెన్‌హౌజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. పోలీసు స్టేషన్‌లోని పలు విషయాలను తెలియజేశారు.కార్యక్రమంలో లెక్చరర్ వసంత్, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి పట్టణంలో చోరీ

కామారెడ్డిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని పీఎంహెచ్ కాలనీలో నివసించే అర్నె యోగేష్ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 21 న ఉదయం ఇంటికి తాళం వేసి యోగేష్ కుటుంబంతో సహా వరంగల్ వెళ్లాడు. 22న సాయంత్రం చుట్టుపక్కల వారు ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో పాటు తాళాలు తెరిచి ఉన్నాయని తెలపడంతో వారు వచ్చి చూడగా ఇంట్లోని 37 తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు దొంగతనం అయిందని గుర్తించారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో దొంగతనం జరిగిన ఇంటిని డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ సిబ్బంది పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

తమ్ముడిని చంపిన అన్నకు జైలు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తమ్ముని హత్య చేసిన అన్నకు ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.5 వేల జరిమానాను న్యాయమూర్తి విధించినట్లు ఎస్పీ సింధూశర్మ తెలిపారు. 2022 అక్టోబరు 1న నస్రూళ్లబాద్ గ్రామానికి చెందిన అల్లం మధుకర్‌కు ఇద్దరు కుమారులు ప్రభాకర్, చిన్నకుమారుడు శివకుమార్‌లు ఉన్నారు. మద్యానికి బానిసైన పెద్దకుమారుడు ప్రభాకర్ తన తమ్ముడైన శివకుమార్‌తో తరచూ డబ్బులు ఇవ్వాలంటూ గొడవ పడేవాడు. శివకుమార్ డబ్బులు ఇవ్వకపోవడంతో అతనిని చంపాలని కట్టెతో తలపై, కన్నుపై కొట్టడంతో శివకుమార్ మృతి చెందాడని తెలిపారు. నస్రూళ్లబాద్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా నిందితున్ని కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి 5 ఏళ్ల శిక్షతో పాటు రూ.5వేల జరిమానాను విధిస్తూ తీర్పు వెలువరిచారని తెలిపారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. తమకు నమ్మదగిన సమాచారం అందగా పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతూ 9 మంది పట్టుబడ్డారని, వీరి నుంచి 20 వేల 170 రూపాయలు స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

కలప అక్రమంగా తరలించిన వ్యక్తిపై కేసు నమోదు

రామారెడ్డి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం గిద్ద గ్రామ అడవి ప్రాంతంలో నుంచి కలపను తరలించగా గ్రామశివారులో భద్రపరచగా ఫారెస్ట్ అధికారులు గమనించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గిద్ద గ్రామానికి చెందిన మధుసూదన్‌ను విచారించగా నిందితుడిపై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి జయశ్రీ తెలిపారు.

గిరిజనులను అకారణంగా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు

బాన్సువాడ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గిరిజనులను అకారణంగా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గిరిజనుల పంట భూముల విషయమై గతంలో అధికారులు ఇబ్బందులకు గురిచేయడంతో రైతులు కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా మండలంలోని ఖదలాపూర్‌లో బుధవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు పర్యటించారు. 2021లో గిరిజనులకు ఎదురైన సమస్యలపైన అధికారులతో చర్చించారు. స్థానిక నాయకుల అండదండలతో అటవీ శాఖ అధికారులు, పోలీసులు గిరిజనులపై దాడుల చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ వరప్రసాద్, డీఎస్పీ సత్యనారాయణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన కొల్పుల కాశీరాం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామెల్, శ్రీనివాస్‌రెడ్డి, గంట సాయిలు, కుమ్మరి భాస్కర్, యమ రాజయ్య, దేవరాజ్, బేగరి కాశీరాం, గౌతమ్ తదితరులు ఉన్నారు.

క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

కామారెడ్డిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఉన్న సమస్యలు, క్రీడాకారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరాగాంధీ స్టేడియంలో గుంతలను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు ఇందిరాగాంధీ స్టేడియాన్ని క్రీడలతో పాటు మార్నింగ్ రన్నింగ్, వాకింగ్‌కు ఉపయోగించుకుంటారని ట్రాక్ సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకురావడంతో గుంతలను పూడ్చి వేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పాత శివకృష్ణ మూర్తి, చాట్ల వంశీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కుడా ఏర్పాటుకు కదలిక..

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి పట్టణ చుట్టూ 5 కి.మీ నుంచి 10 లోపల ఉన్న గ్రామాలను బల్దియాలో విలీనం చేసి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఏర్పాటు చేయాలంటూ 2016లో కలెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీకి లేఖ పంపారు. అయితే ఆ తర్వాత కొన్నాళ్ల పాటు దీనిపై సుదీర్ఘంగా చర్చ సాగినప్పటికీ ఫైల్ పెండింగ్‌లో ఉంటూ వచ్చింది. కామారెడ్డి బల్దియాలో 1,49,682 కు జనాభా పెరుగనుంది. ప్రస్తుతం 12.62 చదరపు కి.మీ ఉన్న కామారెడ్డి బల్దియా అర్బన్ అథారిటీగా మారితే 79.92 చదరపు కి.మీ.లకు పెరుగనుంది. కామారెడ్డి బల్దియా 3018.46 ఎకరాలకు విస్తరించి ఉండగా 7 గ్రామాలను కుడాలో కలిపితే 19,764.51 ఎకరాలకు విస్తరించనుంది. ఈ మేరకు గత కలెక్టర్ పంపిన ప్రతిపాదనల ఆధారంగా మరోసారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే కుడా ఏర్పాటుకు గెజిట్ వచ్చే అవకాశం ఉంది.

మూతపడిన బడులకు ఉపాధ్యాయుల నియామకం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]


మూతపడిన రుషేగావ్ పాఠశాల

మద్నూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ మండలంలోని రుషేగావ్, సోమూర్ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయుల్లేక మూతపడిన విషయం తెలిసిందే. ఈ విషయమై బుధవారం 'ఆంధ్రజ్యోతి' మేయిన్‌లో 'ఉపాధ్యాయులు లేక బడుల మూత' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన రాష్ట్ర విద్యా శాఖాధికారులు కథనంపై ఆరా తీశారు. జిల్లా అధికారుల వద్ద వివరాలు తీసుకున్నారు. వెంటనే రుషేగావ్, సోమూర్ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. దీంతో జిల్లా అధికారులు ఆయా పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించారు. గురువారం ఆయా గ్రామాల పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధుల్లో చేరనున్నారు. కాగా.. రెండు గ్రామాల్లో ఉపాధ్యాయులను నియమించడంతో మళ్లీ పాఠశాల ప్రారంభం కానుందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యకు పరిష్కారం చూపిన 'ఆంధ్రజ్యోతి'కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి


సబ్ కలెకర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

బాన్సువాడ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలం బుడిమి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ పాఠశాలలో సరస్వతి పూజ చేయమని, రాజ్యాంగంలో ఉందా అని గ్రామస్తులకు వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, హిందూ సంఘాలు సబ్ కలెక్టర్ కిరణ్మయికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ పాఠశాలకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, హిందూ సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పెద్దకొడప్‌గల్, అక్టోబరు 23: జుక్కల్ మండలంలోని ఆయా గ్రామాలలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండలంలోని మైబాపూర్ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పంచాయతీ కార్యదర్శులు వారధిగా ఉండి ప్రభుత్వ సేవలు ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామ పంచాయితీ రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

బెంచీల ధ్వంసం పట్ల శ్రీరామదండు ప్రతినిధుల ఆగ్రహం

భిక్కనూరు, అక్టోబరు 23: భిక్కనూరు మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం వద్ద ఏర్పాటుచేసిన బెంచీలను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామదండు ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బద్రీ ఇటీవల భిక్కనూర్ బస్టాండ్‌తో పాటుగా పద్మశాలి సంఘ భవనం, సిద్ధరామేశ్వర ఆలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద బెంచీలను తన సొంత డబ్బులతో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేశాడని తెలిపారు. వీటిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం సిగ్గుచేటని, ఇక మీద ట ఇలాంటి చిల్లర పనులు చేస్తే సహించబోమని హెచ్చరించారు.

డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

సదాశివనగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో డబుల్ రోడ్డు పనులను ప్రారంభించకపోవడంతో ఇటీవల మండల కేంద్రానికి చెందిన నాయకులు ఎంఎల్ఏ మదన్‌మోహన్‌రావును కలిసి విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సదాశివనగర్ డబుల్ రోడ్డు పరిశీలన కోసం బుధవారం సంబంధిత అధికారులు పీఆర్ డిపార్ట్‌మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ అధికారులు వచ్చి రోడ్డును పరిశీలించారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభవుతాయని అధికారులు తెలుపడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అంబార్‌పేట కల్లు దుకాణంలో తనిఖీలు

దోమకొండ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబార్‌పేట గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుపై బుధవారం సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టినట్లు అబ్కారీ సీఐ మదుసుధన్‌రావు తెలిపారు. అలాగే కల్లు దుకాణంలో నమూనాలను సేకరించి కేసు నమోదు చేసి తదుపరి రసాయన పరీక్ష కోసం ల్యాబ్‌కి పంపడం జరుగుతుందన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

భిక్కనూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మద్ది చంద్రకాంత్‌రెడ్డిని భిక్కనూరు మండల మాజీ సర్పంచ్‌లు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానించి మాజీ సర్పంచులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నరసింహా రెడ్డి, జంగం శ్రీశైలం, తుడుం పద్మస్వామి, కెంపులం మహేశ్వరి రమేష్, కుమ్మరి చంద్రం, విఠల్, కమలాకర్‌రావు, గుండ రేణుక, రాజు పాల్గొన్నారు.

ఎర్రాపహడ్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్

తాడ్వాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్ర పహడ్ గ్రామంలోని సోయా కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం సోయా ధర క్వింటాల్‌కు రూ.4892గా ప్రభుత్వం నిర్ణయించిందని ఎకరాకు పది క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు. సోయా 12 శాతం తేమగా ఉండాలన్నారు. అనంతరం కృష్ణాజీవాడి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు కొనుగోలు సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జుకంటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గైని శివాజీ, మహిళా ఉపాధ్యక్షురాలు జంగం మమత, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింలు, యూత్ అధ్యక్షుడు అఖిల్‌రావు, మాజీ ఎంపీటీసీ జలంధర్, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్‌రావు, వీడీసీ చైర్మన్ మేకల రాజు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	దేవర
దర్శన్	సలార్
ప్రియా 35	విశ్వం
ప్రియా 70	విఠయన్

బాన్సువాడ

మహేశ్వరి	సలార్
వెంకటేశ్వర	విశ్వం

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	160	200	220
వెన్‌కాబ్(కిలో)	130	160	190

